# మునగచెట్టు



"మునగపువ్వు మునగచెట్టుగాదు గాని వీధిగది లోకానికంతా పాట్లు పడక లేక ఛస్తున్నా. దిక్కుమాలిన కొంప, పాడు పాడ. ఈ కొంపయినా మార్పరు."

వాకిలి ఊడ్చుకుంటూ విసుక్కుంది రాజయ్యభార్య పార్వతి.

రాజయ్య పైమీద తుండుగుడ్డ వేసుకుని కమ్మందిగుతూ "నిత్యమూ వున్నదే గా, ఎన్నిసార్లు అనుకుంటే ఏంలాభం? కష్టనష్టాలు కోరరివి, ఫలితం వాళ్ళదీను..." అనుకుంటూ వీధిలోకి వెళిపోయేడు.

నిజమే, పొరుగింటి మునగచెట్టు చిగురాకులే కూడా పండుటాకూ, ఎండుటాకూ, జలజలా రాజయ్యయింట రాలుస్తుంది.

అది పూతిపూసి, కాపు కాచిన కాలంలో కనీసం ముచ్చుకి చారులో వేసుకుందామన్నా ఒక్క కాయ పార్వతికి దక్కదు.

ఒక్క వడ్డనలు పువ్వు మాత్రం మిగులుతుంది. ఆ మాటకొస్తే సామాన్య సంసారులు గాని సామంతులు కారుగా రాజయ్య, పార్వతీ దంపతులు. చీపురుకట్టలు మాత్రం యేం, తక్కువవుతాయా?

## పిరాజీ

అయితే ఏమిటిచేయడం? పొరుగింటి మునగచెట్టు మా యింట ఆకు రాల్చడం మానేస్తుందా? లేదూ రోజుకింత మేకులు మునగాకు మాయింట రాలుతున్నది గనక, మాకు రెండు కాయలు ఇవ్వమని అడిగితే యిస్తారా వాళ్లు?

సలు యిరుగు పొరుగుల కివ్వటందాకా యెందుకు? ఆ యింట్లోనే ఆ చెట్టు కాయ కాయకళ్ళ పంపిణీక్రింద వున్నది.

ఉండడానికి చెట్టు పీలగా, ఎండుగా మహా కాస్తే... యాభైయో, వందో కాస్తుంది. పోగాని, దానిచుట్టూరా నడిచేవి గ్రంథ ముంతె వాఖ్యం. అందుకే దాన్ని అప్పుడప్పుడు, 'జగడాలమారి' 'ముదనష్టపు' అని తిడుతుంది పార్వతి.

ఆ చెట్టుమీద ఉమ్మడి హక్కు, ఒకరిదీ యిద్దరిదీ గాదు, నలుగురిదీ.

ఇక ఏ పూలమొక్కో, జాజిపందిరో అయితే. కొంతగానో కొంతయినా, సంతోషానా, వాకిలి అవసరమయ్యేదిగాని మునగచెట్టుకి ఒకరు చేయవల్సినదేముంటుంది? కానీ దాని ఆకు 'రాలుగాయి నోరు తిట్టు' పూడినట్టు, అలా రాలుతూనే వుంటుంది.

ఆ యింటి అంటే రాజయ్య పొరుగు యిల్లు మునగచెట్టు వున్నదాంట్లో. కంచె

కేగు నివాసయిుక్కటిగా అనమం నాలుగు కుటుంబాలున్నాయి.

నిజానికి అవి యిటీవల యేర్పడ్డ కాపురాలేగాని, ఆ యింటి స్వంతదారూ, తండ్రి ధనయ్యవుంటే రోజుల్లో, అదంతా ఏక కుటుంబమే

అయితే లోకోక్తివున్నా తల్లి దండ్రి కాలంచేసిన తరవాతే అన్నదమ్ములూ. వాళ్ల విభిన్నతత్వాలు బయటపడేవి.

ధనయ్యకి నలుగురు కొడుకులు, ఒక కూతురు. ధనయ్యకూడా మొదటినుంచీ యిల్లు వాకిలీ వున్న వాడేంగాదు.

కాయకష్టంచేసి కడుపు పోషించుకొనే వాడే. అయితే ధనయ్య భార్య కనకమ్మ వచ్చేకా సిరి గల్లుమంది.

ఆమె వొచ్చిడితనమూ, ధనయ్య పాదుపరితనమూ యివాళ ఆ పెంకుటింటి రూపంగా నిలబడి సాక్ష్యమిస్తున్నాయి.

ధనయ్యా వయస్సులో చెయ్యలేని పనులంటూ వుండేవిగావు, కమ్మరి పని అతగాడి ముఖ్య వ్యాపారం అనిపించేదిగాని చాలా మందికి, అతగాడు తదితరమైన పనులు, రకరకములవి, బట్టలుతోలడమూ, బస్తాలు మొయ్యడము మొదలు కుట్టాయి దుకాణం పెట్టడము, దానివెనక నే సారా అంగడి నెలకొల్పడమూ వరకూ అన్నీ చేసినవాడే.

అలాగే అతగాడు ఆరోగ్యవంతమైన సంతానాన్ని కూడా గన్నాడు. నాలుగు గదులు, చిన్న చుట్టి పెరడూ. వుంటే పెంకుటిల్లు వేసుకున్నాడూ.

ధనయ్యా మొదటినుంచి, చదువు సంధ్యల మీద సమ్మకం లేని మనిషి. 'కంఠకలిగితే తిండి కలదోయ్‌' అనేరకం. అంచేత కొడుకులకు కాయకష్టమూ, కులవృత్తులూ నేర్పేంచాడు. అలాగని వాళ్లెవ్వరూ, నిశానీ వాళ్లు గాదు ఒకే ఎలిమెంటరీ పాఠశాలలో చదివి మరి చదువు లేదూ అనిపించిన వాళ్లే.

ధనయ్యా దేహం చాలించిన తరువాత ఆ గేహం నలుగురి వాటా అయ్యింది. అయితే కనకమ్మ వున్నది.

పెద్దవాడి పెళ్లాం కొంచెం నోటి దురుసుది అని పేరు బడ్డది. ఆ మాట పార్వతి కూడా వొప్పుకుంటుంది.

"మునగ చెట్టును ముదనష్టపుది, పాపిష్టిది అనొద్దు. కావాలంటే నీయింట ఆకు రాల కుండా పందిరో, వాకో వేసుకోమని ఒకసారి నిష్కారణంగా 'గంయ్‌'మని పడ్డదామె....

రెండోవాడి భార్య తిండిపోతుది అంటారు అత్తమ్మ యిద్దరు కోడళ్ళూను. ఆ మాట ఆమె వొప్పుకున్నా, వొప్పుకోకపోయినా, ఒకకుండపాక మయినవాళ్ళూ అదిశె పేచీలకు దిగేది.

కనకమ్మ కొడుకుల్లో మూడవ వాడు మూడునుక్క లాటరీలో ప్రసిద్ధికెక్కినవాడు. వాడు పారిందా నాలుగు రూకలు తెస్తాడు, లేదా పైమీద చొక్కా కూడా తెగనమ్ముకుని మరీ యింటికి వస్తాడు.

నాలుగోవాడు బ్రహ్మచారి. రెండెడ్ల బండీ. కూలికి తోలుతాడు. ఎద్దులాంటి మనిషి. కోపమొచ్చిందో 'సంజీవుడే

తండ్రి ధనయ్య అదృష్టవంతుడు గనక సంసారం విచ్ఛిన్నమై కొడుకులు గడుగాయి లయ్యేసరికి స్వర్గం వెళ్లిపోయే డంటుంది కనకమ్మ.

కనకమ్మకి అత్తగారు అన్న పేరు దక్కిందే గాని, ఆమె నోరు పూర్తిగా పడిపోయింది.

ఒక్కరి యిద్దరూ గాదు. ముగురు కోడళ్లు నామె అజ్మాయిషీ చెయ్యలేకపోయింది. అయినా నాలుగోవాడో యింట వాడివ్వని ఉబలాటమాత్రం ఆమెకి మెండుగా వున్నది.

ఒకకుండపాక మయినవాళ్లూ, నిత్యమూ భోజనాల వేళ ఆ యింట ఖూనీ పుతాయన్నంత భయానక భీభత్స దృశ్యాలు కంటబడేవి.

అమాంతం వొడిసెక్రం నొక్కడుచ్చుకుంటే, గొడ్డలి ఒకడు, రోకలిబండవొకడూ తీసుకుని, కలిగబడేవాళు. దీనికి పార్శ్వరంగంగా, కోడళ్ల ముగ్గురూ, జుట్టూ, జుట్టూ ముడి పెట్టుకునే వాళ్లు.

కనకమ్మ ప్రాణం నలుగురిమధ్యా కడబట్టేది. నలుగురిమధ్యా ఆ ముసలి ప్రాణం నలిగిపోయేది.

చివరికి ఒకనాడు కనకమ్మ తెగించి కుండలు వేరుచేసేసింది. ఒక కొంపలో ఎవరి బతుకు వాళ్ళను బ్రతకమన్నది.

పెళ్ళిగానివాడూ చిన్నవాడూ ఐనవాడికి తాను వుడకేసి పెడతానన్నది.

దాంతో యీ సమస్య తెగిపోయిందనుకుంటే అది ఫక్తు ఆశావాదమే అవుతుంది.

ఇక్కడే మునగచెట్టు ప్రసక్తి వచ్చేది, నిజానికది జటిలమైన సమస్యవై పూరుకున్నది

అదివరకు భోజన కాలంలో మాత్రమే రగిలేపోట్లాటలు యిప్పుడు సూర్యుడుదయించి క్రుంకిపోయేలోపున రెండు మూడు మార్లయినా సంభవిస్తున్నవి.

నాలగిళ్ళ వసారాలో నాలుగు పొయ్యిల మీద వంటసాగుతుంది. భోజనాలు ఎవరి గదుల్లో వాళ్ళు చేస్తారు.

ఐతే మునగచెట్టు కి సంగతి తెలియదు. దానికి బొత్తుగా పక్షపాతం లేదు, వసారా అంతటా పండుటాకు, ఎండుటాకు రాలుస్తుంది.

నిజానికి దాని వాత్సల్యం కనకమ్మని పోలినది. కనకమ్మ నలుగురు కొడుకులూ నాలుగుకళ్లు...మునగచెట్టుకి అంతే!

దాని కాయలను నలుగురి కుటుంబాలు తింటాయి.

పెద్దకోడలు తన కైవసంలో నున్న మేర, వూడ్చి యెత్తి, చూడకుండా రెండోవాని యింటికేసి తోడుతుంది.

మూడోదికూడా, రెండోదాని యింటికేసి చెత్త తోడితేగాని వూరుకోదు.

కాని ఈ రెండో కోడలు సమయం చూసి "ఠంయ్‌" మని తోడుమీదికి పరిగెత్తి కేకలు వేస్తుంది

అన్నదమ్ములు చేతులు కలిపే దాకా కొరసులుతుందీ తగవు. ఈ లోగా కనకమ్మ చీపురు చేతబుచ్చుకుని, మొత్తం తొక్కవంతటినీ వూడ్చి అవతల పారబోసి, తాను దల్లార్చి సంధి కూర్చుతుంది.

ఈ విధంగా నిత్యమూ ఆ యింటిపోరూ, ఆ యింటి మునగచెట్టూ రెండూ పార్వతీ, రాజయ్యలకి, సంకటమయ్యాయి. పార్వతికి మిగిలిందల్లా వసుంధర్వొక్కటే. గొంతుక తీపు.

అప్పుడప్పుడు అమాంతం ఆ యింట కొంబడి, ఆ మునగచెట్టు పెరికి పారేద్దామా అన్నంత మండిపోతుంది రాజయ్యకి.

అయితే అంత సాహసం ప్రాణాలకే ముప్పు.

కనకమ్మ తన కూతుర్ని కొస్తదూరం సమ్మంధమే చూసి పొగగూరు యిచ్చింది. పెళ్ళయిన ఆయిదారేళ్లలోను, నాకమ్మ రెండుమూడు పర్యాయాలకంటే ఎక్కువ పాల్లరాలేదు.

కాని, నాకమ్మని కాలం చిన్నచూపు చూసింది. నాకమ్మ భర్తకి చేతబడి చేసేరని నమ్మకం ఏమయితేనేం. చేతబడి ఫలితమో లేక ఆదేవుడే చిన్నచూపు చూసేడో అతగాడు ఆరుమాసాలు తీసుకుని తీసుకుని మరీ గుటుక్కు మన్నాడు.

నాకమ్మ ఎరంతదుఃఖంతో, మూడేళ్ల పసిపాపతో సహా పుట్టింట, తలిపంచకి చేరుకుంది.

కనకమ్మ కన్నీరు మున్నీరుగా విలపించింది. "పాడుదేవుడు యిదన్నీ చూడ్డానికేనా నన్ను భూమ్మీద వుంచింది" అని నిందించుకున్నది.

నాకమ్మకి రెండుగేదెలున్నాయి. పాలీనా అత్తగారింటినించి, బహుశొంచెం రూకలరాబడి రాగలదు. ఆవిధంగా ఆమె యితరులను యాచించవలసిన అక్కరలేకుండా తన పొట్ట తాను పోషించుకోగలదు కూడా...

ఐతేనేం ఆపదలు అన్నాక ఏ ఆడదానికి కిరుకుంటుంది? వదినలతో ఏడాది ఆడదానికి పడుతుంది?

ఈ రెండు మూడు నెలలు "అయ్యో! పసుపూ కుంకుమా నిండుకున్నాదే" అని సానుభూతితో చూసేరుగాని అతర్వాత మామూలు రిగదా - జగడమూ అరంభమయ్యింది.

# మునగచెట్టు

నూకమ్మ గేదెను పెంచుతూంచి పాలు అమ్ముతుంటుంది. అందుకు కనకమ్మ కాయ కష్టాలా తోడుపడేది. ఇది తోడికోడళ్ళకి అక్కసయ్యింది.

పైగా నూకమ్మ తనగేదెలను అడపా తడపా మునగచెట్టుకి కట్టేది.

అని మొదలు ముగ్గురు తోడికోడళ్లూ కొత్త సందర్భం వచ్చినా, చాలు "మునగచెట్టుకి తన గేదెల్ని చెనగట్టవచ్చుగాని.. యిహో యీగిద్దెను పాలంతో గండ్రగాని మామొహాన గొట్టిన పాపాన పోయిందా? ఎంతైనా గడుసుదినుమా!" అనుకొనేవాళ్ళు.


నూకమ్మకి తెలుసు, తనగంజి తనూ తాగి తన కూనను తాను పెంచుకోవల్సిందే గాని ఎవరూ సాయపడరని. ఆ అక్రియం కూడా తల్లి వున్నంతవరకే గాని ఆతర్వాత మిగలదని ఆమె ఎరుగును.


## బేలుదారి పనివాని మార్గదర్శకము

"జంషెడ్పురము నందలి ఉక్కును తయారుచేయు ఫర్నేసులలో ఉష్ణపరేచరు షుమారు 3200° ఫా. ఉంటుంది. ఈ బ్రహ్మాండమైన వేడి, ఇటుకలతో లైనింగ్ వేయబడిన ఫర్నేసు ద్వారముల క్రింది భాగమును, చుట్టునున్న ఫ్రేమును కాల్చుటవలన, సతతము ఈ ద్వారములను మరమ్మతు చేయవలసి వచ్చుచుండెడిది.

ఇటుకల డిపార్టుమెంటులోని 43 ఏండ్ల జహీర్ హుస్సేన్ అను బేలుదారి పనిచేయు వాతడు ఈ లైనింగు వేయుటకు నూతన విధానమును కనిపెట్టి, ఫర్నేసు ద్వారముల జీవితమును వృద్ధిచేయగలిగెను. ఈ కార్య సఫలతవలన జహీర్ హుస్సేనుకు మన్ననలు, రూ. 5000 రొక్కపు పారితోషికము లభించినవి — ఇది 1945 నుండి యివ్వబడిన 435 వలహా బహుమానములలో ఒకటి.

మొత్తపు సంస్థను లాభదాయకముగా చేయుటకు మెషీను షాపునుండి వచ్చు ఎన్నో బుద్ధి కుశలత ఉదాహరణలలో యిది ఒకటి — పరిశ్రమ జీవనోపాధి మాత్రమే కాక జీవనపథముగూడా అయిన జంషెడ్పురమునందు మరియొక పారిశ్రామిక సాంప్రదాయపు పునాది వేయబడినదన్న మాట.



**జంషెడ్పురము**

ఉక్కు నగరము

(JWT TN 409)

The Tata Iron and Steel Company Limited

అందుచేత తాను కానీ దమ్మిడీ పోంతున దాచుకున్న వాటి గొంగళిలా తీసి మునగచెట్టున్న పెరడులోని భాగాన్ని కొనివేసింది.

నూకమ్మ వుద్దేశం, కాలక్రమేనా అక్కడో పాక దింపుకుని అందులో కాలం వెళ్ళబుచ్చుదామని... తన కొడుకు పెద్దాడై వాడి రెక్కలమీద వాడు నిలబడేదాకా, వాడిని పెంచే పూచీ తనదికదా!

తీరా కొంపంతా యిప్పించి కొడుకులు నలుగురిచేత వొప్పించింగి కనకమ్మ వాళ్ళకి దేమీ కష్టమనిపించలేదు. అప్పచెల్లెలు విధవయినందున యింక ఏలాగు ఆమె పంచన ఉండవల్సిందే. దూరమాలోచిస్తే... దాని గుడిసె దానికి అంటూ వుండటమే మేలని తోచింది. పైగా వందేసి రూపాయలు, దవ్వబిళ్ళల్లాగ చేతబడుతున్నవాయిరి.

తోడికోడళ్ళు ముగ్గురూ, అసాధారణమైన ఐకమత్యంతో ఈ విషయంలో చాలా జోక్యం కలిగించుకున్నారు.

మునగచెట్టును వినహాయించమన్నారు. జాగా మాత్రం అమ్ముకున్నా, చెట్టు ఫలసాయం తమదే నన్నారు.

కనకమ్మ ఏమనగలుగుతుంది!

నూకమ్మ ఏం చేయగలుగుతుంది!

వేసంకాలం వచ్చింది నిప్పులు చెరుగుతూ. ఒక వంక గేదెలు వొట్టిపోయేయి. మరోక వంక బడ్డీ గాదరా ప్రియమైపోయేయి.

చాగి కొచ్చకుంటానని నూకమ్మ రెండు మునగకాయలు కర్రతో పొడిచి రాల్చింది.

అది తొలుత రెండో కోడలు కంట బడింది. "అయ్యో! అయ్యో! కొంత దోచేసిందో, చెట్టు కూల్చేసిందో" అని ఆమె పెంకులెగిరిపోయేటట్లు అరిచింది.

అసలు చెట్టు మునక్కాడల్ని కోళ్ళల్లో నే యే వొక్కరూ, మిగతా యిద్దరూ సమక్షంలో లేందే కోసుకూడదని అన్న నియమమున్నది.

అటువంటిది నూకమ్మ. చెప్ప చెయ్యకుండా, అడగా పెట్టకుండా ముందస్తుగా కోసుకోడమా! ఇవాళ ఇదవుతుంది, రేపు మరోటి అవుతుంది.

"చెట్టంతా గులిపేసిందో, కనీసం పిందె కూడా మిగిల్చేటట్లు లేదో" అంటూ పోట్లాటకి దిగేరు.

కూతుర్లూ, కనకమ్మా ఒకపక్షమూ, కోడళ్ళు ముగ్గురూ, ఒక పక్షంగా పోట్లాట జరిగింది.

ఇంటి యజమానులు కూడా రాత్రింతో పోరు, పరాకాష్ట నందుకుని రంధి నాలుగు వీధుల పాకింది.

'నా జాగాలో వున్నది మునగచెట్టు. చేను నరికేస్తా. మీ దిక్కున్న చోట చెప్పుకో" మన్నది నూకమ్మ.

"వుండేలుంటే నరుకు... నీ గేదెలు రెండింటినీ పేగులు చీల్చకపోతే, నా మొగుడి బిగులుకుని పుట్టింటికపోతా" అంది రెండో కోడలు.

కాయ మీద ఆడకూతురు నూకమ్మకి యింత పిసరు హక్కులేదనీ, దాని కాయలు అమ్మినా, కోసినా ఏం చేసినా, కుటుంబంలోని నలుగురన్నదమ్ములూ కలిసి చేయ్యాలనే నిర్ణయం మీద పోరు చల్లారింది.

పార్వతీ రాజయ్య దంపతులు తగవులైతే తమాషాగా చిత్రించేరు గాని, దానివల్ల వాళ్ళకి రాగల లాభం ఏం లేదుగనక, లోలోపల భ్రమంగిపోయేరు! పోరుపోరు యిక్కకి సంకటమయ్యింది.

"ఒకటే, ఈ కొంపయినా మార్చేస్తాం; లేదా, అర్థరాత్రివేళ ఆ చెట్టైనా నరికేస్తా" నంటూ ప్రతిజ్ఞ చేసేడు రాజయ్య, భార్య పార్వతి చెవిలో రహస్యంగా.

అన్నాడే గాని రాజయ్య మలివారం తిరిగి వచ్చినా ఏ వొక్క పనీ చేయలేకపోయేడు.

ఈలోగా మునగచెట్టు రంధి, తిన్నగా గాక, తదితరమైన నిత్యకృత్యాలలో రకరకాలుగా కాకిమీదనీ, పిచ్చుకమీదనీ పెట్టి తిట్టుకోడందాకా వచ్చింది.

ఒక నాటి పుదయం "నష్టం పడిపోతున్నది బాబూ!" అని పార్వతమ్మ తిట్టుకుంటున్న వేళ పనిలోకి వెళుతూవున్న రాజయ్య అనుకున్నాడు.

'ఇవాళ ముసురు పట్టేటట్లుంది. ఈ మునగాకు చెత్తి యిక తడిసి మోపెడవుతుంది. ఈరోజు ఏలాగయినా కొన్ని హాతమార్చాలి."

నిజంగా, ఆరోజు సాయంకాలమయ్యేసరికి తుంపర వానై, వర్షంతోపాటు గాలి కూడా రివ్వున సాగింది.

జనమంతా తుఫాను చెలరేగగలదని హడలిపోయేరు. పెంకుటింటివాళ్ళందరూ వున్నది వెచ్చగా తిని, తలుపులు బిడాయించుకున్నారు. అవతల తుఫాను వుధృతి ఎటావుందని తొంగికూడా చూడకుండా హాయిగా పడుకున్నారు

పార్వతీ రాజయ్య దంపతులకి మాత్రం నిద్రపట్టలేదు.

ఒక వంక గాలి ఉధృతానికి, తలుపులు విరిగి పడతాయన్న బెంగా, మరోకవంక మునగచెట్టు నీ అదను చూసుకొని నరికేద్దామన్న తహతహ.

తెల్లవారఝామయ్యేలోపున, బిడాయ మార్లు తలుపు తెరుద్దామని, గాలి తాకిడికి జడిసి వూరుకున్నాడు రాజయ్య.

కాని యిక వుండబట్టక తెల్లవారబోతోందనగ, తెగించేసి రాజయ్య యివతలికి వచ్చేడు. గొడ్డలి వొకటి చేతబుచ్చుకున్నాడు గాలివాన కాస్త తెరిపిచ్చింది.

(64 వ పేజి చూడండి)





నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, ఏళ్ళాక, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు డబ్బీ రు. 8-8-0. పోస్టేజి రు.1-1-0

పి. సి.ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద వైద్యశాల, పెరిజేపి (PO) వెల్లూరుజిల్లా

RATNAMS 'N'-OIL.

అంగనరములు బలహీనతి చెంది, చిన్న దనంతో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) సులక పేటబిల్డింగ్స్, అజంపూరా మార్కెట్ వద్ద, హైద్రాబాద్ (దక్కన్) 2 A.P.

అందమునకు ఆరోగ్యమునకు

వసంత్ సబ్బులు





వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్, వసంత్ నగర్ & మదరాసు.

యువతులనుగురించి

పురుషుని జీవితభాగస్వామి యువతి. అట్టి యువతిని గురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అవుసరం ఎంతైనా ఉంది. స్త్రీలనుగురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అనేక అద్భుత విజ్ఞాన విషయాలు 'యువతి' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీలను గురించి మీరింతవరకు కని విని ఎరుగని అనేక కుతూహాల విషయాలున్నాయి. రచన ఎ. యస్. మూర్తి వెల రూ. 3-50 పోస్టు ఖర్చులు ఉచితం, మూర్తి అండు విజాయకం, 33, పీటర్సు రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసి మీకు పోస్టుద్వారా పుస్తకము పంపబడును.

# ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 21



## ఆధారాలు

### అడ్డం

1 కడియం ఒక ఆభరణం

8 కన్నుల పండుగ్గా చూస్తే చెదురవుతుంది.

5 ఇది కలదని కోరం, కల్ల కాదని ఒకసారి

6 సీతమ్మ నోరు

9. పేరు పెడితే పాకం చేసినట్లే

10. ఇంగ్లీషులో మొదటిది.

11. దూతను పూజించిన పిదప ఇతని పూజ విధాయకం.

13. చివర గల మాలిక

15. కష్టాలు పడటాలు.

16 ఇది తిప్పితే నూలు వడకొచ్చు.

18 వల నిజవత

20 శ్రీ కృష్ణ జన్మస్థానం

22 ఎవరూ వసితనంలో అందంగా ఉండేది

23 తిల్లో పూలు ముడుపు అంటే మొదటి రెండక్షరాలు పత్యయాలు వస్తాయి.

### నిలువు

1. పిలక చిక్కుపడి పుల్లావు అయింది.

2 పంచమీ తిథి కీలో వగ వడుతుంది.

3 లవంగములో కొంత తీసుకోండి

4 తామర పువ్వు.

5 ముగులు పెట్టేముందు ముగ్గులు చల్లేది.

7. శ్లోకం దూకితే బొరపాట్లు అవుతాయి.

9. కొరియుండలా ధ్వనించు నది

10. ఒకానొక ఫలము చేత.

12. గంతటంతల్లి ఒక్కొ విరిగిపడచ్చు.

14 ఇక్కడ తిన్నగా పడుతుంది.

15. పయోధాము రానుకు చేది

17 వికృతమైన రాక్షసి.

18 అయులేని కాలయముడు

19 తల్లక్రిందులైన రూపాయి.

21 గదసంగంలో తాలుగోవంతు.

## 20-వ నుడికట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 అం | ద | 2 రు | | 3 అ | ర | 4 క | |
| | ది | | చి | | మ్ము | | ప | |
| 5 లో | య | | | | | | 6 టు | 7 అ |
| పా | | 8 పూ | 9 చి | | 10 పో | రు | | పా |
| ము | | | రు | | గా | | | ర్థ |
| 11 ద్ర | 12 ని | | 13 త | 14 మా | లం | | 15 సా | ము |
| | 16 సి | 17 ర | | గా | | 18 బా | కీ | |
| 19 రు | | 20 వి | నా | య | కు | డు | | 21 స |
| 22 తా | ర | క | | | | 23 గ | మ్మ | త్తు |

## పెడదారి

"ఇహ పడుకో..."

"తరువాత ఏం జరిగింది చెరికీ..."

"తరువాతనా!...తర్వాత...అంత వరకే జరిగింది. తరువాత యింకా జరగాలి. జరిగిన తరువాత చెబుతానే!......"

* * *

ఆ తరువాత కథ కావాలి కదూ మీకు. ఆపైన కథ కమల చెప్పదు. నేను చెబుతాను:

పైకిలేటు పిల్లలకు పాఠాలు చెప్పి, ఆ కంతులుగారు:—"కమలా! త్వరగా అన్నం పెట్టు. బడి టైం అయిపోయింది హెడ్ మాస్టరు మంచివాడు కాదు తెలుసా!..." అన్నాడు.

"ఏది తెలుసుకునేదీ! ఇంతకు మీరు బడికి వెళ్ళేది లేక దేశాల మీదికా!..."

"చాల్ లచ్చా!"

"చూడండి! భగవానుని లీలలు రోజూ వింటూంటాం. కాని వింటున్న కొలది అందంగా ఉంటాయి. నాకు మీరు భగవా—"

"అఁ..."

"అన్నం వడ్డించండి. పిల్లాడు చూస్తున్నాడు"

"ఏంకీ మాసేకీ"

"మీకు రాం కొడుకేనండి."

అన్నం పెట్టి ఎదురుగా కూర్చున్న భార్యతో అంటున్నాడు: "చూడు. నీ కాలకం అర్థాడు మూచి సంసారం చేస్తా వనుకోలేదు"

"ఓహో! ఓరా! ఏమీ కథ..."

"ఏడిశావ్!..."

"వినండి. తెలీకమనుతాను—మరి నేనే ముందుకొని ఉండాలి."

"ఇదిగో. మళ్ళీ ఆమాట అంటే నిజంగా దేశాలమీదికి మళ్ళీ పోతాను తెలుసా!..."

"తెలుసు... తెలుసు...పొండి! నవ్వు తెదిరిస్తారు. మీ తక్కువ కళతాను నా సామి. మహా అయితే అలా ఓ కారు వెళ్ళి రాగలరు!..."

"కోపం తెప్పించావంటే నిజంగా—"

"ఆగండి. పిల్లాడు వింటున్నాడు..."

"ఏం వింటే!.."

తండ్రి కథలు వింటే, పోలికలు రావచ్చుగా!..." ★

## మునగచెట్టు

(27-వ పేజీ తరువాయి)

మునగచెట్టెంతకీ ఒక్క వేటు. ధైర్యమే ఉండాలి.

పొరుగింట మునగచెట్టు లేదు. రాజయ్య కళ్ళు నలుముకున్నాడు. చూసేను.

మొదట ఆశ్చర్యం. ఆనక పరమానందం కలిగేయి.

"మదవట్టు మునగచెట్టు కూలిందహో" అంటూ ఇంట్లోకి పరిగెత్తిపోయి గుమ్మంలో జర్రున జారిపడ్డాడు.

"అయ్యో! నా మగడో" నంటూ పార్వతమ్మ ఇంట్లోనుంచి వస్తూ నుండే వాడుకుంది.

రాజయ్య రెండు మూడు పొర్లు కొలు ర్ఘూడించేడు. "లేచికిందేమోనే..." అని లేచేడు...మునగచెట్టు వడిపోయిందన్న సంతోషంలో అతగాడికది అంతగా బాధించలేదు.

అయితే గాలివాన తగ్గి, కొత్త తూరుపు దిక్కున వెలుతురు విరిగేసరికి, కనకమ్మ యింట గాలివాన చెలరేగింది

"నీ పుసూకె వంటే", "నీ పాపిష్టి కళ్ళే ...నిక్షేపంలాంటి మునగ చెట్టుని పొట్టన పెట్టుకున్నా"యని మెటికలు విరుచుకుని, గుండెలు బాదుకునీ యింటిల్లిపాదీ పోట్లాడుకున్నారు.

ఎన్నాళ్ళు పోట్లాడుకుంటారు!

మునగచెట్టు మరి బ్రతకదు.

పిట్టపోరూ పిట్టపోరూ పిల్లి తీర్చింది అన్నట్టు—గాలివాన కథ ముగించింది.

మునగచెట్టు పడిపోయినందుకు, కనకమ్మ సంగతి అటుంచి, రాజయ్య, పార్వతీసంతులతో పాటు యింకెవరైనా సంతసించిన వాళ్లుంటే అక్క కనకమ్మ మాత్రమే! ★

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd, by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad